# తపస్వి - క్రీడా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 164 | 11 జూన్ 2026, గురువారం | పేజీలు : 06 ధర : ₹ 6.00


## సినీ ఇండస్ట్రీలో విషాదం

# దిగ్గజ దర్శకుడు భారతీరాజా కన్నుమూత

- దక్షిణాది దిగ్గజ దర్శకుడు, నటుడు భారతీరాజా (84) కన్నుమూత
- చెన్నైలోని తన నివాసంలో తుదిశ్వాస
- తమిళ, తెలుగు చిత్రసీమలో విషాద ఛాయలు
- పలువురు సినీ ప్రముఖుల సంతాపం



దక్షిణాది దిగ్గుజ దర్శకుడు, నటుడు భారతతీరాజా (84) బుధవారం ఉదయం కన్నుమూరు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. భారతీరాజా మృతితో తమక సినీ పరిక్రమతో పాటు తెలుగు చిత్రసీమలోనూ విషాద ఛాయలు అలుముయకున్నాయి. పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు ఆయన మృతిపై సంతాపం ప్వక్తం చేశారు.



భారతీరాజా గత కొంతకాలంగా వయోభారంతో పాటు తీవ్రమైన ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. ఆరు నెలల క్రితం చెన్నైలోని ఎంజీఎం ఆస్పతిలో ఆయనను ఐసీయూలో చేర్చ చికిత్స అందించారు. అనంతరం కోలుకున్న ఆయనకు వైద్యులు ఇంటి వద్దే విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ నట్టేపోయే చెన్నై నీలాంకరైలోని తన నివాసంలో కొన్నిరోజులుగా ఉన్న ఆయన, బుధవారం నాడు కన్నుమూరు.

1941 జులై 17న తమిళనాడులోని తెనీ జిల్లా అల్లినగరంలో మాయదేవర్, కర్పత్రమ్మ దంపతులకు భారతీరాజా జన్మంచారు. 1977లో విడుదలైన తమక చిత్రం '16 వయధినిలే'తో భారతీరాజా దర్శకుడిగా పరిచయమయ్యారు. 40కుపైగా చిత్రాలకు దర్శకత్వం వహించిన భారతీరాజా, సామాజిక అంశాలను కమర్షియల్ హంగులతో మేళవించి ప్రేక్షకులను అలరించారు.



### 1, 2 కాదు ఏకంగా 9 ట్రేడ్‌లు.. ఐపీఎల్ 2027నే మార్చనున్న తోమ్మిది మంది ప్లేయర్లు.. లిస్ట్ చూస్తే పరేషానే?




ఐపీఎల్ ముగిసినా ఆ క్రేజ్ మాత్రం తగ్గడం లేదు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచిన ఆనందంలో అభిమానులు ఉంటే, అప్పుడే ఐపీఎల్ 2027 సీజన్ కోసం తెరవెనుక భారీ వ్యూహాలు మొదలయ్యాయి. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి మే 30 వరకు జరగబోయే 20వ మైలురాయి సీజన్ కోసం ఏకంగా తొమ్మిది మంది స్టార్ ఆటగాళ్ల జట్లు మారబోతున్నట్లు బలలమైన వార్తలు వినినిప్తున్నాయి.


వివరాలు పేజీ 02లో


### అంతర్జాతీయ ఆటల దినం



పిల్లల ఆట హక్కు, వారి శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధిని ప్రాముఖ్యతను గుర్తుచేసేందుకు ఐక్యరాజ్య సమితి ప్రకటించిన ప్రత్యేక దినం అంతర్జాతీయ ఆటల దినం.
ఆటలు పిల్లల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తాయి. ఈ దినోత్సవం ద్వారా ప్రతి చిన్నారికి సురక్షితమైన, ఆనందకరమైన ఆటల వాతావరణం కల్పించాల్సిన బాధ్యతను సమాజానికి గుర్తు చేసారు.


వివరాలు పేజీ 03లో


### ఫిఫా వరల్డ్ కప్ 2026 ప్రారంభానికి రంగం సిద్ధం




ఫుట్‌బాల్ ప్రపంచంలో అతిపెద్ద క్రీడా మహోత్సవం అయిన FIFA World Cup 2026 జూన్ 11, 2026న ప్రారంభం కానుంది. ఈసారి టోర్నమెంట్‌ను United States, Canada, Mexico సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ ప్రపంచకప్ చరిత్రలోనే తొలిసారిగా 48 జట్లు పాల్గొంటున్నాయి. మొత్తం 104 మ్యాచ్‌లు 16 వేదికల్లో జరగనున్నాయి. ప్రారంభ మ్యాచ్‌లో ఆతిథ్య దేశమైన Mexico జట్టు, South Africaతో తలపడనుంది.


వివరాలు పేజీ 04లో


### సెరెనా విలియమ్స్ రీ-ఎంట్రీ



Serena Williams దాదాపు నాలుగేళ్ల విరామం అనంతరం మళ్లీ ప్రొఫెషనల్ టెన్నిస్ కోర్టులోకి అడుగుపెట్టారు. 23 గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిళ్ల విజేత అయిన సెరెనా, తిరిగి రావడం క్రీడాభిమానుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఆమె రీ-ఎంట్రీతో మహిళల టెన్నిస్‌లో పోటీ మరింత ఆసక్తికరంగా మారనుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.


వివరాలు పేజీ 05లో


### ఓటీటీలో బాగా ట్రెండ్ అవుతోన్న సినిమా.. IMDBలో టాప్ రేటింగ్.. అబ్బాయిలు కచ్చితంగా చూడాల్సిన మూవీ



గత వారం ఓటీటీలోకి వచ్చిన తమిళ సినిమా ఇప్పుడే టాప్ ట్రెండింగ్‌లో దూసుకుపోతోంది. రొమాంటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన ఈ మూవీ ఐఎమ్‌డీబీలో టాప్ రేటింగ్ అందుకుంది. యువతే కాదు, అందరూ చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.


వివరాలు పేజీ 06లో


### ఈ రోజు ముఖ్యాంశాలు


- దేశంలో వర్షాలు.. పలు రాష్ట్రాలకు హెచ్చరిక 02
- పార్లమెంట్ సమావేశాలు.. కీలక బిల్లులకు ఆమోదం 02
- బంగారం ధరలు తగ్గుముఖం 03
- రూపాయి విలువ స్థిరంగా 03
- రేపటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం 04
- ఉద్యోగ నోటిఫికేషన్స్ 05
- పంచాంగం 06


### వాతావరణం



31°C గరిష్ట ఉష్ణోగ్రత

24°C కనిష్ట ఉష్ణోగ్రత